విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 26 జనవరి 2025 8 పేజీలు

దేశ భవిష్యత్తుకు ఓటు కీలకం

బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఆయు ధం ఓటు హక్కు అని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 సంవత్సరం జనవరి 25వ తారీఖున కేంద్ర ఎన్నికల సంఘ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 2011 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ జనాభా సుమారు 820 కోట్లు ఉంటుందన్నారు. భారతదేశంలో ఓటర్లు సంఖ్య 100 కోట్లుగా ఉంద ని అందుకే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పిలవబడు తుందన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 సంబంధించి, ప్రక్రియ 27 అక్టోబర్ 24న మొదలై డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ 29 అక్టోబర్ 24న పబ్లిష్ చేయడమైనదన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను 29 అక్టోబర్ 24 నుండి 28 నవంబర్ 24 వరకు స్వీకరించడం జరిగిందన్నారు. వచ్చిన అర్జీలను 1 జనవరి 25 నాటికి పరిశీలించి 6 జనవరి 25 న తుది జాబితాను విడుదల చేయడమైంద న్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 2024 జనవరి నాటికి మొత్తం ఓటర్ల సంఖ్య 12,91,065గా ఉందన్నారు. ఇందు లో 2078 మంది ఓటర్లను వివిధ కారణాలతో తొలగించామన్నారు. 2025 నాటికి మొత్తం ఓటర్ల సంఖ్య 12,90, 986గా ఉందన్నారు. ఇందులో కొత్తగా జిల్లాలోని అన్ని నియోజక వర్గాలతో కలిపి 2000 మందిని ఓటర్లను చేర్చడం జరిగింద న్నారు. మొత్తం జాబితాలో 79 ఓట్లు తగ్గాయన్నారు. 0.01 శాతం తగ్గుదల నమోదయిందన్నారు. 18 నుండి 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారిని 781 మందిని కొత్తగా చేర్చామని అన్నారు. ఇంకా కొంత మందిని చేర్చాల న్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లు ప్రలోభాలకు పాల్పడకుండా ఉండాల న్నారు. ఓటర్ల జాబితా నవీకరణలో, గతంలో జరిగిన ఎన్నికల సమయంలో పనిచేసిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలి పారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సంద ర్భంగా విద్యార్థుల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్ర మాల్లో, వ్యాసరచన పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య మిగతా 2 లో ...

నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ

విశాలాంధ్ర-ఒంగోలు : అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్క ఓటర్ తన హక్కు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. 'జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని' పురస్కరించుకుని శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఓటింగే అతి పెద్ద పండుగ అని అన్నారు. ఓటర్లందరూ నిష్పక్షపాతంగా తమ హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో పోలింగ్ శాతం పరంగా మన జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని గుర్తు చేసారు. పట్టణ ప్రాంత ఓటర్లు కూడా మరింత చురుకుగా ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను జాయింట్ కలెక్టరు సన్మానించారు. తొలిసారి ఓటర్లుగా నమోదైన వారికి గుర్తింపు కార్డులను అందించారు. ఓటర్ల మిగతా 2 లో ...

ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ ప్రముఖుల సందర్శన రేపు

విశాలాంధ్ర - చల్లపల్లి: కృష్ణా జిల్లా మోపిదేవి లోని బి సి ఆశ్రమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ ను ప్రముఖులు సందర్శించనున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్,ఎస్ఆర్శంకరన్ మెమోరియల్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, మెమోరియల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ పుప్పాల చినసాయిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప, కార్యదర్శి సంగుల పేరయ్య, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి కేవీపీసీఎస్ ప్రధాన కార్యదర్శి పరిసేపోగు రాజేష్, ఇన్సాఫ్ కన్వీనర్ సయ్యద్ అఫ్సర్, గిరిజన సమైక్య నాయకురాలు లావూరి తీర్పి, మైత్రి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ అనపర్తి గుప్త, ఎస్ఆర్ శంకర మెమొరియల్ ట్రష్టి గూడెం శెట్టి వెంకటేశ్వర్లు , ట్రస్ట్ బోర్డు శ్రేయోభిలాషి జే బీ శ్రీధర్, బి సి వెల్ఫేర్ అధికారులతొ పాటు రాష్ట్ర గిరిజన, దళిత, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు ఎస్ ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ సందర్శనార్ధం రానున్నారు.

ఆంధ్ర భవిష్యత్తు నారా లోకేశ్

అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ చైర్మన్ 'సలగల'

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్ర రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా రాష్ట్ర విధ్యాశాఖమంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని బాపట్ల అర్బన్ మిగతా 2 లో ...

రైతు ఉద్యమాలలో

బావిరెడ్డి పోరాటం చిరస్మరణీయం

విశాలాంధ్ర, కొల్లూరు: రైతుల అభ్యున్నత్తే ధ్యేయంగా రైతు ఉద్యమాలలో తుది శ్వాస వరకు అలుపెరగని పోరాటాలు చేసిన ఆదర్శ కుమ్యునిస్టు, పోరాట యోధుడు బావిరెడ్డి వెంకటేశ్వరరావు ప్రజల వృధయాలలో చిరస్మరణీయులుగా నిలిచి పోయారని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. కొల్లూరు మండల పరిధిలోని ఆవులవారిపాలెం-పెసర్లంక అడ్డరోడ్డు వద్ద ఉన్న బావిరెడ్డి వెంకటేశ్వరరావు స్మారక స్థూపం వద్ద నిర్వహించిన 45వ వర్ధంతి కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆయన వర్ధంతిని పునస్కరించుకుని తొలుతు రాజకీయాలకు అతీతంగా సీపీఐ, సీపీఎం నాయకులు, కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి ఆయన నివాసంలో ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన స్మారక స్థూపం వద్ద సంస్మరణ కార్యకమ్రంలో ఆయన మాట్లాడుతూ, చల్లపల్లి జమిందారి పోరాటంలో రైతుల పక్షాన పోరాడిన యోధుడిగా బావిరెడ్డి నిలిచిపోయారన్నారు. రైతులు, రైతు కూలీల సమస్యలపై కులమతాలకు అతీతంగా పోరాటం

చేసిన బావిరెడ్డి వెంకటేశ్వరరావు లంక గ్రామాల ప్రజలకు ఆదర్శ ప్రాయుడుగా నిలుస్తారన్నారు. బావిరెడ్డీ సీపీఐలో చేరిన నాటి నుంచి విద్యార్థి, యువజన, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలలో సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేశారన్నారు. చల్లపల్లి నారాయణరావుతో కలసి లంక గ్రామాలలో ఎన్నో పోరాటాలు చేసిన ఆయ నను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమసమాజ స్థాపన కోసం బావిరెడ్డి చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈసందర్భంగా బావిరెడ్డి స్మారక స్థూపం వద్ద సీపీఐ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఆయన చిత్రపఠానికి పూలమాలలు వేచి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు, కుటుంబ సభ్యులు. సీపీఐ జిల్లా నాయకులు బావిరెడ్డి ప్రభాకరరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఘంట రాంబాబు, మాజీ ఎంపీపీ అమర్తలూరి కృపానందం, సీపీఎం నాయకులు సనక అగ్గిరామయ్య, నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షుడు మురాల వాసుదేవ్‌గౌడ్, స్థానికులు అరవ హరిబాబు, అంబటి కిరణ్, సమ్మెట వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తుకు ఓటు కీలకం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వంలో అందరూ నాయకులు ప్రజల్లో నుండే వస్తారన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల్లో పాల్గొనే హక్కు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీసుకునే నిర్ణయాలు, విధివిధానాలు, ప్రజల సంక్షేమం కోసమే పథకాలు అమలు చేస్తుందన్నారు. ఓటింగ్ ప్రక్రియ ప్రధానమన్నారు. ఈ మూడు సక్రమమైన పద్ధతిలో అమలు జరిగితే ప్రజాస్వామ్యం నిలుస్తుంద"న్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు విలువను తెలుసుకుని, ఓటు నమోదు చేసుకోవా లని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్ మాట్లా డుతూ, 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఓటర్ల జాబితాలో వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా వ్యాప్తంగా బూత్ లెవెల్ అధికారులు, సూపర్ వైజర్లు, తాసిల్దార్లు, ఈఆర్ఓలు అన్ని దరఖాస్తులను పరిశీలించి 2025 సంవత్సరమునకు సంబంధించి ఓటర్ల జాబితా నవీకరణ పూర్తి చేశారన్నారు.రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా మాట్లాడుతూ, 1950లో ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు అయిన సందర్భంగా ఆ తేదీని పురస్కరించుకొని జనవరి 25న, 2011 సంవత్సరం నుండి జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును గురించి అవగాహన కల్పించి, ఓటు నమోదు చేయించాలన్నారు.

ఒక మంచి సమాజాన్ని నిర్మించడా నికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఓటు అనేది వజ్రాయుధం అని, ఓటును ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోని ఓటును వినియోగించుకో వాలన్నారు. ఓటు నమోదులో గల 6,6ఎ,7,8 పత్రాల యొక్క ఉప యోగం గురించి తెలియజేశారు. ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ప్రలోభాలకు గురి కాకుండా మంచి నాయకున్ని సమాజా నికి ఉపయోగపడే మంచి పరిపాలనను పొందే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా నవీకరణలో పాల్గొన్న సిబ్బందికి ప్రశంసా పత్రాలను,జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా,పాఠశాలలో ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీల్లో, డిబేట్లలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెమొంటోలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భ ంగా స్థానిక వయోవృద్ధులైన పేరం నాగేశ్వరరావు, పేరం వెంకటేశ్వర్లు ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు, విద్యార్థిని, విద్యార్థులచే జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమ ంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తాసిల్దార్ సలీమా, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర భవిష్యత్తు నారా లోకేశ్

డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్‌బాబు తెలిపారు. ఆయన కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లా డుతూ ఇటీవల దావోస్ పర్యటనకు వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులు పరుగులు తీసేలా కృషి జరిగిందన్నారు. ప్రపంచ పారిశ్రామిక వేత్తల సదస్సులో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మందుకు వచ్చే విధంగా పర్యటన సాగిందన్నారు. రాబోవు తరాలకు మేలు జరిగే విధంగా మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు రానున్నాయన్నారు. రాష్ట్రయువతకు ఉపాధి కల్పించాలనే పట్టుదలతో ఆర్థికస్థితిగతులను ఉన్నతంగా మార్చేందుకు విశేష కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రజల జీవనప్రమాణాలు పెంపొందుతా యన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేశార న్నారు. సదస్సులో పలు ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావటం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర ఉత్పత్తులు ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయటానికి కృషి చేశారన్నారు. 1000 కిలో మీటర్లు విస్తరించియున్న సముద్రతీరంలో పరిశ్రమలు పెట్టటానికి ఔత్సాహికులు ముందుకు రావటం సంతోషదాయ కమన్నారు. ప్రపంచ పటంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక స్థానం ఉందని చంద్రబాబు లోకేష్ నిరూపించారన్నారు. కోటిమందితో సత్యత్వం నమోదు చేయించి మంత్రి లోకేష్ ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రపం చంలో అనేక రాజకీయపార్టీలు ఉన్నప్పటికి పార్టీశ్రేణుల సంక్షేమం కోసం లోకేష్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. విశాఖ ఉక్కు ప్రవేటీకరణ చేయాలని చూసిన కేంద్రం నిర్ణయం మార్చేకుని నిధులు ఇచ్చేలా చేసిన కృషి హర్షణీయం అన్నారు.

రాజ్యసభసభ్యుడు విజయ సాయిరెడ్డి రాజీనామా చేసినప్పటికి చేసిన తప్పులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సలగల రాజశేఖరబాబు పేర్కొన్నారు. ప్రజా క్షేత్రంలో ఉన్నత విలువలతో కర్తవ్యాలు నిర్వహించే వ్యక్తులు సమాజ ంలో మంచి గుర్తింపు ఉంటుదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - కనిగిరి : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు పాఠశాల ఉపాధ్యాయులు మరియు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఓటర్ల దినో త్సవం సందర్భంగా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ఓటు అనేది రాజ్యాంగం మనకిచ్చిన హక్కని మనం వేసే ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఎలక్షన్ సమయంలో ఎటువంటి ప్రలోభాలకు లోనవకుండ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓటు వేయాలని డబ్బుతో ఓటుని కొనడం, అమ్ముకోవటం చట్టరీత్యా నేరమని తెలిపారు. అలాగే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఓటు హక్కు వినియోగ అవగాహన ర్యాలీని

నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవిశంకర్, మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఆర్డీవో, రెవెన్యూ సిబ్బంది ఉపాధ్యాయులు అలాగే తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, జనసేన జిల్లా పార్టీ కార్యదర్శి రహీముల్లా, టిడిపి టౌన్ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు షేక్ ఫిరోజ్, పార్టీల నాయకులు ఎంఈఓ లు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీ పల్లి మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తహసిల్దార్ సిహెచ్ ఉష ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మండల విద్యాశాఖ అధికారి ఆర్ శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ బృందం రెవెన్యూ సిబ్బంది అధ్యాపకులు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సంద ర్భంగా పాఠశాల ఆవరణంలో ప్లే కార్డ్స్ ను చేత పట్టుకుని, ఓటు హక్కు గురించి నినాదాలు చేశారు అనంతరం ప్రజలతో కలసి మానవ హారంగా ఏర్పడి ప్రతి ఓటరు తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఉష మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికలలో ఓటును డబ్బుకు అమ్ముకోకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

గంగమ్మతల్లి ఆలయానికి 200 బస్తాలు సిమెంటు విరాళం

విశాలాంధ్ర-పామూరు : మండలం లోని తూర్పు కోడిగుడ్లపాడు పరిధిలోని నక్కలగండి ప్రాజెక్టు దగ్గర నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవస్థానానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్ సౌజన్యంతో సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి 200 బస్తాలు సిమెంటును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు మానం వెంగలరావు బోయిళ్ళ నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు

తెలుగుదేశం పార్టీ నాయకులు చెనికల చిన మాల కొండయ్య(బొజ్జయ్య), దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, మానం వెంగలరావు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

మొదటి పేజీ తరువాయి

దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేసారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడేలా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు ప్రతిజ్ఞ చేయించారు. తొలుత ఢిల్లీ నుంచి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఇచ్చిన సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వీక్షించారు. ఓటర్లలో అవగాహన పెంచేలా ఏర్పాటు చేసింగ్ ఫ్లెక్సీ పై జాయింట్ కలెక్టరు. ఇతర అధికారులు సంతకాలు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ బి. చిన ఓబులేసు, డీపీఓ వెంకట నాయుడు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్ధ సారధి, డీఆర్‌డీఏ మరియు మెప్మా పీడీ రవి కుమార్, ఆర్ఐఒ సైమన్ విక్టర్, డీఈఓ కిరణ్ కుమార్, ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ (సిడబ్ల్యుఎస్) సంస్థ ఆధ్వర్యంలో దోర్నాల మండలం లోని శ్రీశైల సదనం నందు మండల స్థాయి కన్వర్జెన్స్ సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ ఆర్ ఓ ఎఫ్ ఆర్ కోఆర్డినేటర్ ,బి మంతన్న ఐటిడిఎ, ఎస్కె లాలా అహ్మద్ టిఎ ఐటిడిఎ పాల్గొని వ్యవసాయంలో ఏకపంట వద్దు పలు పంటల విదానానికి మొగ్గు చూపాలని ఆహార పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంలో ముందుకు సాగాలని అదేవిధంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగె మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో ఉన్నటువంటి పండ్ల తోటల పెంపకం, పశువుల షెడ్లు జన్మన్ రేగ మొబైల్ యాప్ గురించి వేతన దారుల హక్కుల

గురించి ,వ్యవసాయ అనుబంధ పనుల గురించి వ్యక్తిగత లబ్దినిచ్చే పనుల గురించి మాట్లాడటం జరిగింది. ప్రతి ఒక్కగిరిజన రైతు కూడా పొలాలను బీడు భూములుగా ఉంచకుండా ఆహార పంటలు వేసుకొని సాగులోకి తీసుకురావాలని అన్ని రంగాలలో చెంచు గిరిజనులు అభివృద్ధి చెందాలని మంతన్న తెలియచేశారు .ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుఎస్ సంస్థ కమ్యూనిటీ మొబలైజర్ కె బాలరాజు,నాగ పుష్పలత, వెలుగు విఓఏ వెంగయ్య, వై చెర్లోపల్లి పంచాయితీ నల్లగుంట్ల పంచాయతీ లోని చెంచు గిరిజనులుపాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థులు పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంత నూతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పూ ర్వపు విద్యార్థులు శనివారం మాబడి అనే జ్ఞాప కార్థంగా కంప్యూటర్‌ను బహూకరణ ఎంఈఓ డి వెంకారెడ్డి ప్రధానోపాధ్యాయురాలు అందజేశారు. రావులసుబ్బారావు ఇందుర్తి నాగేశ్వరరావు బొద్దు రా మలింగయ్య మట్టా మురళి, జి స్వామి,సమీర్ కుమార్, సత్యనారాయణ, సుబ్బారావు మద్ది శ్రీనివా సరావు కారంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీ గౌతమీలో విజ్ఞాన ప్రదర్శన వేదిక

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక శ్రీ గౌతమీ డిగ్రీ కళాశాలలో అడ్మిన్ నాని ఆధ్వర్యంలో విజ్ఞాన పరికరాల ప్రదర్శనా వేదిక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, గౌతమీ డిగ్రీ కళాశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల, వివేకానంద పాఠశాల విద్యా ర్థులు పాల్గొని వారు తయారు చేసిన విజ్ఞాన పరి కరాలను ప్రదర్శించారు. వివేకానంద పాఠశాల విద్యార్థి వి.హౌనిక చేసిన వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు, గౌతమీ విద్యార్థి వై.నాతన్ తయారు చేసిన మ్యాథమ్యాటిక్స్ ప్రాజెక్టు, కేజీబీవీ విద్యార్థి చేసిన డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ప్రిన్సిపల్ రామయోగి, అడ్మిన్ నాని వారికి జ్ఞాపికలు, పతకాలను బహూకరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటే శ్వర్లు, అధ్యాపకులు దేవదానం, వెంకటేశ్వర్‌రెడ్డి, విక్టోరియా, మల్లికార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

లెప్రసీ సర్వే తనిఖీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో జరుగుతున్న లెప్రసీ సర్వేను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని మరియు లెప్రసీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి పద్మజ తనిఖీ చేశారు. మండల కేంద్రమైన ముండ్ల మూరులోని బీసీ, ఎస్సీ కాలనీలో జరుగుతున్న లెప్రసీ సర్వేను ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు అందుతున్న టీకాల గురించి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. పోషక ఆహార లోపం గల పిల్లలు గుర్తించాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల భద్రపరిచే శీతలికరణ బాక్సులను, పెట్టెలను ఆమె పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాలు సక్ర మంగా వేస్తున్నారు లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికా రులు ఎంజాస్విన్, జంగా వెంకటేశ్వర రెడ్డి, సిహెచ్ఓ నారాయణ రావు పుల్లంశెట్టి, హెచ్ఈ ఏ శారద, సూపర్వైజర్ పి.సుబ్బారావు, స్టాఫ్ నర్స్ కే మాధవి ,సీనియర్ అసిస్టెంట్ ప్రభుదాసు, ల్యాబ్ టెక్నీషియన్ పి.నాగార్జున, ఫార్మసిస్ట్ కే యుగంధర్, సీహెచ్ దిలీప్, బి స్మైలీ పాల్గొన్నారు.

నేడు కొమరోలులో మాంసం విక్రయాలు బంద్

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మేజర్ పంచాయతీ పరిధిలో ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పట్టణంలో ఎటువంటి మాంసాహార విక్రయాలు జరుపకూడదని కొమరోలు మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవరశెట్టి బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్టప రమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరికలు జారీ చేసారు.

ప్రభుత్వ భూములను గుర్తించండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు గ్రామం రీ సర్వే గ్రామంగా ప్రత్యేకంగా ఎంపికైనందున గ్రామ పరిధిలో ప్రభుత్వ భూములను గుర్తించాలని డీఎస్ఎల్ఓ గౌస్ బాషా అన్నారు. శనివారం వేంపాడు గ్రామాన్ని సర్వేలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రీ సర్వేలో భాగంగా వేంపాడు గ్రామాన్ని ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందన్నారు. గ్రామంలో గల పట్టా భూములను, ప్రభుత్వ , గ్రామ కంఠం , వాగు పోరంబోకు , బండి దారి భూములను రికార్డుల్లో నమోదు చేయాల న్నారు. అవసరమైన వివరాలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో డిఐఓఎస్ పరిశుద్ధ రావు, ఎమ్ ఎల్ ఎస్ ఓ సిహెచ్ కోటంరాజు, పోలవరం విలేజ్ సర్వేయర్ ఎం రామకృష్ణ, ఏ కళ్యాణ్, వీఆర్వో కే దయా నందం, కే కోటిరెడ్డి, జై హనుమంతరావు, వై సత్యవతి, రైతులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరెడ్డికి జడ్పీ చైర్మన్ నివాళులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపుగల్లు గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ కార్యకర్త మరియు సోషల్ మీడి యా కన్వీనర్లోకి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి రెండు రోజుల క్రితం బెంగు ళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని శనివారం స్వగ్రామమైన పసుపుగల్లుకు తరలించారు. దీంతో సమాచారం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పసుపు గల్లుకుచేరుకొని లోకి రెడ్డి వెంకటేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, జేసిఎస్ మాజీ కన్వీనర్ మేడికొండ జయంతి, గ్రామ ఉపసర్పంచ్ బిజ్జంజ్యోతి కృష్ణారెడ్డి, ఎడమ కంటి బ్రహ్మారెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు సాగు చేసిన పలు రకాల పంటలను తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ పరిశీలించారు. మండలంలోని వేంపాడు గ్రామంలో శనివారం ఈ క్రాఫ్ సూపర్ చెక్కు కార్యక్రమంలో భా గంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ క్రాఫ్ నమోదులో సర్వే నెంబర్ల ఆధారంగా పంటలు వేశారని రికార్డుల్లో నమోదు చేశారు. ఈ క్రాఫ్ ఆధారంగా రికార్డు లో నమోదు చేసిన పంటలే వేశారా లేదా వేరే పంటలు వేశారా అని ఆయన పరిశీలించారు. వీఆర్వో చల్లా బ్రహ్మ తేజ, రైతులు పాల్గొన్నారు.

కాటంరాజు ఆలయం అభివృద్ధికి కృషి చేస్తా

గూడూరి ఎరిక్షన్‌బాబు

విశాలాంధ్ర-మార్కాపురం : యాదవుల ఆరాధ్యదైవమైనటువంటి శ్రీ వేణుతుల కాటంరాజు గంగా భవాని దేవస్థానం అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎర్రగొండపాలెం నియో జకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్, రాష్ట్ర లిడ్ క్యాప్ మాజీ చైర్మన్ గూడూరి ఎరిక్షన్బాబు అన్నారు. శనివారం స్థానిక బీసీ భవన్లో యర్రగొండ పాలెం నియోజకవర్గ యాదవ సోద రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడు తూ సుమారు 700 పైన సంవత్స రాల సుదీర్ఘ చరిత్ర కలిగిన కాటంరాజు ఆలయ అభివృద్ధిలో తాను సంపూర్ణంగా సేవలు అంది స్తానని, కనిగిరి ప్రాంతానికి చెందిన టువంటి తాను తన చిన్నతనం నుండి తమ పరిధిలో ఉన్న టువంటి కాటమరాజు ఆలయానికి గ్రామస్తులు అందరితో కలిసి వెళ్లేవాడినని, తాను గతంలో ఎంపిపిగా పనిచేసిన కాలంలో అక్కడ ఉన్నటువంటి కాటంరాజు కొండపైకి జెసిబి ద్వారా రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేసు కున్నారు. ఎర్రగొండపాలెం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జిగా నియమితులైన తర్వాత తాను అనేకమార్లు పెద్దారవీడు మండలంలోని కాటం రాజు స్వామి గంగమ్మ తల్లి దర్శనం చేసుకు న్నానని, తన చిన్ననాటి నుండి తాను కాటమరాజు భక్తుడనని ఆయన తెలియజేశారు. యర్రగొండ పాలెం నియోజకవర్గంలోని అనేక మండలాల నుంచి వచ్చినటువంటి యాదవ సోదరులందరూ పిఎల్పి యాదవ ఆధ్వర్యంలో గజమాలతోనూ దుశ్శా లువలతోనూ ఎరిక్షన్ బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాటమరాజు ఆలయ బాధ్యులైనటువంటి గుమ్మా గంగరాజు, మూడమంచు కొండ గురువయ్య యాదవ్ యాదవ్ పాముల పోల్ రాజు యాదవ్ యానా వెంకటేశ్వర్లు యాదవ్ గోసు సుబ్బా రావు యాదవ్ గుమ్మ బాలనాగయ్య యాదవ్ గంగుల ఎల్లయ్య యాదవ్ పిన్నిక చక్రపాణి యాదవ్ మెట్ల చెంచయ్య యాదవ్ గుమ్మ ఎల్లయ్య యాదవ్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ పాలెం చెంచయ్య నాయకులతోపాటు సుబ్బరామిరెడ్డి మరియు అనేక గ్రామాల పెద్దలు ఈ సన్మాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ యాదవ్ సామాజిక వర్గం మీద ప్రేమతో కాటంరాజు స్వామి మీద భక్తితో ఎరిక్షన్ బాబు ఎంతో ఉదార మైనటువంటి మనసుతో ఆలయ అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇవ్వడాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

గౌతవరంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-రాచర్ల : పోలేరమ్మ తిరునాళ్ళ సందర్భంగా మండలంలోని గౌతవరం లో ప్రారంభించిన క్రికెట్ పోటీలలో రాచర్ల మండలం ఎస్ఐ కె కోటేశ్వరరావుతో కలిసి క్రికెట్ పోటీల ను ప్రారంభించడం జరిగింది. ఆన్నంపల్లి అచ్చంపేట జట్ల మధ్యన జరిగే క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ మ్యాచ్కు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజ నేయులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ, షఫీ,బీజేపీ యువ నాయకులు కె కృష్ణ రాచర్ల మండల బీజేపీ నాయకులు రామకోటయ్య పాల్గొన్నా రు.ఈ మ్యాచ్ ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ యువతను గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యపరంగా ఉంచడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు.

రుణాల రికవరీపై దృష్టి సారించాలి

- ఏరియా కోఆర్డినేటర్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పొదుపు సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు రికవరీలపై దృష్టి సారించాలని మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ సుధా కర్ అన్నారు. శనివారం కొనకనమిట్లోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల అధ్యక్షులకు వివోఏలకు సమీక్ష సమావేశం నిర్వహించి ఈ సంద ర్భంగా మాట్లాడారు. సంఘాల్లో మహిళా సంఘాల్లోని సభ్యులు తీసుకున్న రుణాలు చెల్లించేలా వారికి వివరించాలన్నారు. ఏపీఎం బి సుధాకర్ మాట్లాడుతూ పొదుపు సంఘాలను బలోపేతం చేసి రుణాలు సకాలంలో చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ సులోచన, సీసీలు సాయిలు, లక్ష్మిరెడ్డి ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, అకౌంటెంట్ నాగమణి, ఎఫ్పిఓ అకౌంటెంట్ అరుణకుమారి ,గ్రామ సంఘ ల అధ్యక్షులు వివోఏలు పాల్గొన్నారు.

1 నుంచి సీపీఎం జిల్లా మహాసభలు

విశాలాంధ్ర-ఒంగోలు : సీపీఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 3వ తేదీ నెల్లూరులో జరిగే మహాప్రదర్శన, బహి రంగ సభకు జిల్లా ప్రజలు తరలిరావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి 1,2,3వ తేదీల్లో నెల్లూరులో సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో ఆ మహాసభల పోస్టర్ను శనివారం సుందరయ్య భవన్లో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్ కే మాబు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు జీవి కొండారెడ్డి. చీకటి శ్రీనివాసరావు. కంకణాల ఆంజనేయులు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎస్కే మాబు మా ట్లాడుతూ సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1 2 3 తేదీలలో నెల్లూరులో . జరుగుతున్న ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యత నెలకొని ఉందన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల క్రిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించి ఎన్డీఏ కూటమికి అధికారాన్ని అప్పగించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలకు చర్యలు లేవన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్మించేందుకు మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొంది స్తా మని తెలిపారు మహాసభ సందర్భంగా ఫిబ్రవరి 3వ తేదీన నెల్లూరులో ఆత్మకూరు బస్టాండ్ నుండి ప్రజా ప్రదర్శన జరుగుతుంద న్నారు అనంతరంవిఆర్సి మైదానంలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ప్రదర్శన. బహిరంగ సభలలో జిల్లా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఉత్తమ తహసీల్దార్‌గా శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-దర్శి : దర్శి తహసీల్దార్గా పనిచేస్తున్న మామిళ్ళపల్లి శ్రావణ్ కుమార్ ఉత్తమ తహసిల్దార్ వార్డుకు ఎంపికై విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మామిళ్ళపల్లి శ్రావణ్ కుమార్కి పలువురు శు భాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ ,ఎస్టీ కేసు విచారణ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని చోటపాలెం గ్రామంలో నమోదైన ఎస్సీ ,ఎస్టీ కేసులో విచారణలో భాగంగా శనివారం నూతన డి.ఎస్.పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ కేసుకు సంబంధించిన సాక్షులను చోటపాలెం గ్రామంలో విచారించి అనంతరం పొన్నలూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్థానిక ఎస్సై కే అనుక్ తో మండల పరిధిలోని విశేషాలను అడిగి తెలుసుకున్నారు, శాంతి భద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా చూసుకోవాలని ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రజాస్వామ్యంలో ఓటు విలువ అమూల్యమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఓటర్ల దినోత్సవ ప్రధాన లక్ష్యం ఓటర్లకు సాధికారత, జాగరు కత, భద్రత కల్పిస్తూ, సమాచారాన్ని అందించటం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆర్ శ్రీకాంత్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, వీఆర్వో సిహెచ్ బ్రహ్మ తేజ, కే రాఘవరెడ్డి, మహిళా సంరక్షణ కార్యదర్శి తాతపూడి శాంతి ప్రియ, జి దేవకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్లలో....

విశాలాంధ్ర-వెలిగండ్ల : దేశంలో ప్రతి పౌరుడు ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ సువర్ణ కోరారు. శనివారం మండలంలోని వెలిగండ్లలో జాతీయ ఓటర్స్ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్వో కార్యాలయం నుండి వేలిగండ్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజల పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో....

విశాలాంధ్ర-కొనకనమిట్ల : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకొని, ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ ఆవుల సురేష్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కొనకనమెట్లలో తహసీల్దార్ ఆర్ ఐ వీఆర్వోలు తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు .తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎస్సీ కాలనీ లు ,యూనియన్ బ్యాంకుల మీదగా బస్టాండ్ వరకు సాగింది . అనంతరం బస్టాండ్ సెంటర్లో తహసీల్దార్ సురేష్ అందరి చేతఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు తాత్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు యుద్ధం శ్రీనివాసరావు, ఆర్ఐ మండల సర్వే వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రావులకొల్లులో....

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని రావులకొల్లు ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీడర్ చిడిపోతూ శ్రీకాంత్, బిఎల్ఓ లు ఎం శ్రీకాంత్, హరికృష్ణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బట్టు విద్యాసంస్థలలో...

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పెద్ద దోర్నాల మండలంలోని భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల చైర్మన్ బట్టు రమణ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన హక్కు అని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు బెంజిమెన్ , కాశి రామ్ నాయక్, పవన్ కుమార్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సంతనూతనపాడులో...

విశాలాంధ్ర-సంతనూతల పాడు : ఓటు హక్కు మన జన్మ హక్కు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు పేర్కొన్నారు. మండల కేంద్రమైన సంతనూతలపాడు గ్రామ నందు శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం లో భాగంగా తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి అధ్యక్షతన ర్యాలీ మానవహారం నిర్వహించి సీనియర్ సిటిజనులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు మన జన్మ హక్కు అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు ఎంఈఓ వెంకా రెడ్డి డిప్యూటీ తాహ సిల్దార్ ఎస్.కె మాబు సుభాని టిడిపి మండలఅధ్యక్షులు మద్దినేని హరిబాబు రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి రామ్ తేజ ఎన్నికల ఆపరేటర్ కే అనిల్ మండల రెవెన్యూ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ ఐ నాగేశ్వరరావు వీఆర్వోల సంఘం మండల అధ్యక్షులు ఎం శ్రీనివాసులు మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు టీడీపీ గ్రామ పార్టీఅధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు మండల టీడీపీ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎన్ మాధవి లత టిఎన్టియుసి మండల అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు మాజీ సొసైటీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి టీడీపీ నాయకులు చెరుకూరు వెంకటసుబ్బయ్య,ఆంజనేయులు జనసేన నాయకులు వెంకటరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దొనకొండలో....

విశాలాంధ్ర-దొనకొండ: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ బి.రమాదేవి ఆధ్వర్యంలో కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు రెవెన్యూ సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ జనవరి 1వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ పేర్కొన్నారు. ఓటు హక్కు విలువ తెలిపే నినాదాలను ర్యాలీలో చేస్తూ బస్టాండ్ సెంటర్లో విద్యార్థులతో మానవహారంగా నిలిచారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎన్.సాంబశివరావు, డీటీ కెవి నాగార్జునరెడ్డి, ఆర్ఐ రామారావు, లైసెన్స్ సర్వేయర్ సిహెచ్.వెంకట్రావు, విఆర్ఓలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఈవో కార్యాలయంలో...

విశాలాంధ్ర - కంభం : కులం,మతం, జాతి, వర్గం, భాష తదితర ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ఓటు వేస్తామంటూ ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. శనివారం



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో మాల్యాద్రి అధ్యక్షతన మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎంఈవో మాల్యాద్రి ప్రజాస్వామ్య విలువలను, ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని దాసరిపల్లి పంచాయతీకి చెందిన బలసాని ఏసేబు(లేట్) రూతమ్మ తృతీయ కుమారుడు బలసాని శేఖర్ స్వాతి ల వివాహ వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి,వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ రాజు,సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, శ్యామల సాంబిరెడ్డి,దేవిరెడ్డి వెంకట స్వామిరెడ్డి,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,బద్దెల లక్షణరెడ్డి,బద్దెల గోపాల్ రెడ్డి,సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి,పోలిచర్ల ఇరిమయ్య, వేసుపోగు గురవయ్య,ఇటిక రమేష్,బలసాని యాకోబు, బలసాని రాజేష్,బలసాని కిషోర్,మల్లెల వెలుగొండయ్య, కేతబోయిన వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామాల్లో కూటమి ప్రభుత్వం ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తుందని వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మండల టిడిపి నాయకుడు జవ్వాజి భాషాపతి నాయుడు అన్నారు. శనివారం మండలంలోని గార్లదిన్నెలో పశు వైద్యాధికారి వి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వైద్యాధికారులు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చలికాలంలో వచ్చే వ్యాధులు పట్ల పోషకలకు అప్రమత్తంగా ఉండాలన్నారు. చేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మి పికోటేశ్వరరావు గౌరీష్ రెడ్డి మెగావత్ శంకర్ నాయక్ వెంకటేశ్వర్ రెడ్డి పోషకులు పెంపకం దారులు పాల్గొన్నారు.

మరపగుంట్లలో....

విశాలాంధ్ర-వెలిగండ్ల : పాడి రైతులు, గొర్రెలు మేకలు పెంపకదారులు ప్రభుత్వ నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని టీడీపీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి కోరారు. శనివారం మండలంలోని మరమరపగుంట్లలో ప్రభుత్వం పశు వైద్య శాఖ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. టీడీపీ నాయకులు, మాజీ ఏఎంసి డైరెక్టర్ రాపూరి వెంకట రెడ్డి,ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, యడ్ల కొండా౦డ్డి,మల్లెబోయిన తిరుపతయ్య,మితికెలా బాలయ్య, కేలం చిన్నకేశవులు, పశు వైద్య సహాయకులు జాష్మిన్, షరీఫ్, రసూల్ , రైతులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం మండలంలో....

విశాలాంధ్ర-సీఎస్‌పురం : డీజీ.పేట పశు వైద్యశాల పశు వైద్యధికారి డాక్టర్ ఎస్.కె. మునీర్ సార్ ఆధ్వర్యంలో సిఎస్.పురం మండలం

ఉప్పలపాడు రైతు సేవా కేంద్రం పరిధిలోని పుల్లగురపల్లి మరియు గుంతచెన్నంపల్లి గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు శనివారం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 550 గేదెలు, గొర్రెలు మరియు మేకలలో నట్టల నివారణ మందు తాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీజీ.పేట పశు వైద్యశాల పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్.కె మునీర్,పశు వైద్య సహాయకులు ,శివనారాయణ,వెంకటేశ్వర్లు,నవీన్, వినీత్ బాబు,హనుమంత్ గ్రామంలోని ఎన్డీఏ కూటమి నాయకులు నాగభూషణం,ప్రసాద్ మరియు సన్న జీవాల పెంపకం దారులు పాడే రైతులు పాల్గొనడం జరిగింది.

ప్రభుత్వ పాఠశాలల పునర్విభజన చేపట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ పాఠశాలల పునర్విభజన ప్రక్రియ శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పునః నిర్మాణం, పునర్విభజన ప్రక్రియలో భాగంగా బాపట్ల సూర్యలంక వెళ్లే మార్గంలోని సరస్వతి స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 543 మంది విద్యార్థులు నమోదు కాగా విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసిన విద్యార్థుల హాజరు, 13 తరగతి గదులలో విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఒక్కొక్క గదికి ఒక్కొక్క అధికారిని పంపించి హాజరు సరిగా ఉందా లేదా సరి పోల్చి ఫోటోలు తీయించారు. దాదాపు 45 నిమిషాలకుపైగా పాఠశాలలోనే ఉండి దస్త్రాలను పరిశీలించారు. ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 22 మంది ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యా యులతో మాట్లాడారు. ప్రతి త్రైమాసంలో 48 పిరి యడ్‌లు ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలనే నిబంధనలను విధిగా పాటించాల న్నారు. ప్రభుత్వ విధానాలను ఉల్లం ఘించరాదని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సిలబస్ పూర్తయిందా లేదా, స్లిప్ టెస్టులు తదితర పరీక్షల నిర్వ హణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధన సక్రమంగా అందుతుందా లేదా అనే అంశాలపై ఆరాతీశారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని ఆయన పలు సూచ నలు చేశారు. విద్యార్థుల గైర్హాజర్ పై ఉపాధ్యా యులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిక్కచ్చిగా విద్యార్థులహాజరు ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలంటే అధిక పోషకాలున్న బలవర్ధకమైన ఆహారం అందించాలని సూచించారు. అదే ప్రాంగణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధ్యాహ్న భోజనం వడ్డింపును పరిశీలించారు. విద్యా బోధనపై ఆరా తీశారు. తరగతి గదుల ఆరుబయట భోజనం చేస్తున్న విద్యార్థినీలతో కలెక్టర్ మాట్లాడారు. డీఈవో పురు షోత్తం, ఆర్డిఓ పి గ్లోరియా, మున్సి పల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా ఉన్నారు.

ఆరోగ్యంపై వ్యక్తిగత శ్రద్ధ చూపించాలి

– బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూనారాణి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపించడమే కాక అప్పుడప్పుడు ఆరోగ్యానికి సంబంధించిన అన్ని పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూనారాణి పేర్కొన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జాతీయ సేవా పథకం ద్వారా చీరాలకి చెందిన అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ సిబ్బంది ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారం భించారు. ఆమె ఆరోగ్యమే మహాభాగ్యమని చాటిన మన పూర్వీకుల సూర్తిని మరువరాదని, ఆరోగ్యవంతుడైన మనిషి తన లక్ష్యాన్ని సులువుగా అధిగమించ గలడన్నారు. దైనందిన జీవితంలో నిత్య సంఘర్షణల వలన మానసికంగా కృంగి పోకుండా ఉండేందుకు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అం దుకు వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆత్మస్థైర్యాన్ని పెంపొ ందించుకోవాలన్నారు. చీరాలలో నూతనంగా స్థాపించిన ఆధునిక అపోలో హాస్పిటల్ డాక్టర్లు వ్యవసాయ కళా శాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమ న్నారు. గైనకాలజిస్ట్ కావ్య రెడ్డి, ఆర్థోపెడిక్ డాక్టర్ రంగనాథ్ రెడ్డి, డెంటల్ డాక్టర్ సర్జన్, జనరల్ మెడిసిన్ డాక్టర్ గోపి పద్మ తదితర వైద్యులు, వారి సిబ్బంది కళాశాల బోధన, బోధనేతర విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేసి మందులివ్వడమే కాక తగు సూచ నలు చేశారు. ఎస్.ఎస్.ఎస్. అధికారులైన డాక్టర్ కె.శ్రీనివాసులు, డాక్టర్ సి. సంధ్యారాణి, డాక్టర్ కె. విజయ్ ప్రకాష్, డాక్టర్ విజయ కుమార్ డాక్టర్ఏ.జె.సువర్ణలత పాల్గొన్నారు.

ప్రజా సేవే జనసేన లక్ష్యం

విశాలాంధ్ర - చీరాల : ప్రజా సేవే జనసైనికుల లక్ష్యమని,చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ అవసరం ఉన్న చిన్న మేసేజ్ పెడితే అందు బాటులో ఉండి తమ వంతు సహకారం అందిస్తామని చీరాల నియోజకవర్గ జనసేన నాయకులు అన్నారు.శనివారం చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో జుబ్బాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సుపర్నెంట్ సుభాషిణి మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో సేవ దృక్పథం కలిగిన నాయకులు ఉండడంతో ఆసుపత్రి చిన్న పాటి సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయన్నారు.ఆసుపత్రి అభివృద్ధిలో పాలు పంచు కుంటున్న జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య ఆలోచనలతో ఉమ్మడి ప్రభుత్వ అండదండలతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చీరాల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి,జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు, అనుమకొండ కిషోర్,తన్నీరు ప్రసాద్, రాము, సుబ్రమణ్యం, విజయ భాస్కర్, వీర మహిళలు వీరమ్మ,తోట కోటేశ్వరి, నాగలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలో అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తాహశీల్దార్ రవి నాయక ఆధ్వర్యంలో స్థానిక తాహశీల్దార్ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కుడలి వరకు విద్యార్థులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లా డుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.పాలకుల తలరాతలు మార్చేది,ప్రజల చేతిలో పాశుపతాస్త్రం లాంటిది ఓటు హక్కు అన్నారు.ఓటు అనే వజ్రాయుధం ద్వారా తమకు నచ్చిన పాలకులను ఎన్నుకునే అధికారం రాజ్యాంగం ప్రజలకు కల్పించిందన్నారు. ఎన్నికల వేళ నోటుకు, సారాప్యాకెట్‌కి, వివిధ రకాల ప్రలోభాలకులోను కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల వేళ ప్రజల ఓటుతో చారిత్రాత్మక తీర్పును ఇచ్చే విధంగా ఓటర్లు చైతన్యవంతం కావాలన్నారు. వందకు వంద శాతం ప్రజలు ఓటు హక్కు వినియోగించుకుంటేనే రాజకీయ నాయకుల తలరాతలు మారేదని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. డిప్యూటీ తాహశీల్దార్ రవికుమార్,రీసర్వే డిప్యూటీ తాహశీల్దార్ ప్రహర్ష, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, సర్వేర్లు, విఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బాపట్ల జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ వైద్యులకు, వైద్య సిబ్బందికి సూచించారు.మండలంలోని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శనివారం డీఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.క్యాన్సర్ సర్వే, ఆయుష్మాన్ భారత్ సర్వే,గర్భవతుల సర్వీసెస్,ఆసుపత్రిలో డెలివరీలు తదితర కార్యక్రమాలు,వైద్య సేవల గురించి అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. డీఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వ వైద్య సేవలపై మరింత నమ్మకం పెంచాలని చెప్పారు.వైద్యులు,వైద్య సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ఆసుపత్రిలో ఎప్పుడు అందు బాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు, మెరుగైన చికిత్సలు అందించాలని సూచించారు.విధుల పట్ల ఎవరైనా అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.డీఎంహెచ్ఓ వెంట వైద్యులు డాక్టర్ నాగార్జున,సూపర్వైజర్ మురళి,ఎంపీహెచ్ఈఓ, పీహెచ్ఎన్, వైద్య సిబ్బంది ఉన్నారు.

'బ్రహ్మయ్య'కు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్రంలో 2024లో జరిగిన సాధారణ ఎన్నికలలో సహాయక ఎన్నకల రిటర్నింగ్ అధికారిగా విధులు నిర్వహించిన పర్చూరు తహశీల్దార్ పాలపర్తి బ్రహ్మయ్యకు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ అవార్డును కలెక్టర్ జేవీ మురళీ శనివారం అందించారు. పర్చూరు కార్యాల యంలోని రెవెన్యూ అధికారులు, వీఆర్ఓలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

విలేఖరి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిలోన్ కాలనీలో ఇటీవల గుండె పోటుతో మరణించిన, సీనియర్ పాత్రికేయుడు కొల్లిమర్ల సాంబశివరావు స్వగృహంలో కుటుంబ సభ్యులకు వాకింగ్ సభ్యుల ఆర్థిక సహకారంతో రూ. 26వేలు అందజేశారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పోలుదాసు రామకృష్ణ,చారగుళ్ళ గురు ప్రసాద్, డాక్టర్, మద్దాల వెంకట రమణారావు,గుర్రం బదరీనాథ్, దోగుపర్తి వెంకట సురేష్, చింతా రమేష్, గుద్దంటి రమేష్ బాబు, కొమ్మూరి వీరాంజనేయులు, రాధాకృష్ణ, వాకింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలి

విశాలాంధ్ర - వేమూరు : ఓటు విలువను గుర్తెరిగి ఆ ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ బాబు తెలియజేశారు.శనివారం మండల కేంద్రమైన వేమూరులో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించు కొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటును అమ్ముకోకుండా సరియైన నాయ కుడిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కు విలువ గురించి నినాదాలు చేస్తూ ప్లే కార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర రావు, డిప్యూటీ తాసిల్దార్ రవీంద్ర, కళాశాల ప్రిన్సిపల్ గాయత్రి,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, రెవెన్యూ శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించాలి

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రంలో దళిత బహుజనుల రాజ్యస్థాపన కోసం సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూడి కృష్ణ స్వరూప్ అన్నారు.చీరాల అంబేద్కర్ భవన్‌లో దళిత బహుజన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజనపార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూడి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన బహుజనులు వెనకబడే ఉన్నారన్నారు.దేశంలో చూసిన రాష్ట్రంలో చూసిన పేద వర్గాలు రాజ్యాంగం కల్పించిన హక్కులు కూడా పొందలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనాదికాలం నుంచి అగ్రకుల పెత్తందారుల పార్టీలతో రాష్ట్రంలో పేద ప్రజలు సమస్యలతో నలిగిపోతున్నారని దళిత వర్గాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే రాజకీయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ,శ్రీనివాసరావు,రవిశంకర్, రత్నం,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఏఈఆర్‌ఓగా గోపీకృష్ణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం తహశీల్దార్ కె.గోపీ కృష్ణ ఉత్తమ ఏఈఆర్‌ఓ గా ఎంపిక అయ్యారు. పది హేనవ జాతీయ ఓటరు దినోత్స వం సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఓటరు జాబితాల రూపకల్పనలో ఏఈఆర్‌ఓగా అత్యున్నత పనితీరు కనపరచి నందుకు ఈ అవార్డుకు ఎంపిక అయిన ఆయ నకు సహచర ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

నిజాంపట్నంలో పోలీస్ పల్లె నిద్ర

విశాలాంధ్ర - నిజాం పట్నం : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు నిజాం పట్నం ఎస్సై కె.తిరుపతి రావు శుక్రవారం రాత్రి మండల కేంద్రమైన నిజాం పట్నంలోని జల్సా బజార్ రామాలయం వద్ద పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గ్రామంలోని పరిస్థితులు, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. నూతన చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, అసాంఘిక కార్యకలాపాలు అయిన కోడిపందాలు, పేకాటలు తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల పరిధిలో ఎటువంటి శాంతి భద్రతల సమ స్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంనే దుకు గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు.ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాల గురిం చిన సమాచారాన్ని చెడు నడత కలిగిన వ్యక్తులు, కొత్త వ్యక్తుల యొక్క కదలికలను గురించిన సమాచారంను పోలీస్ శాఖకు తెలియపరచాలని ఎస్సై తిరుపతిరావు సూచించారు. పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

పిసిపిఎన్‌డిటీ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల : అక్రమ గర్భసంచారణ విధానాలను అడ్డుకొని గర్భస్థ శిశువు లింగం ఆధారంగా అబార్షన్‌లను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. శనివారం పూర్వగర్భ, ప్రసవపూర్వ నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు మాట్లా డుతూ లింగ వివక్షను నివారించడానికి,లింగ ఆధారిత గర్భసంచారణాలను అడ్డుకోవడానికి, అబార్షన్‌లను నియంత్రించడానికి ఈ చట్టం రూపొందించబడింద న్నారు. లింగ నిర్ధారణపై నిషేధం ఉందని గర్భంలో ఉన్న శిశువు లింగాన్ని నిర్ధారించడం వెల్లడించడం చట్ట విరుద్ధమన్నారు. సామాజిక సమతుల్యతకు తోడ్పాటు బాలికల జనన నిష్పత్తిని మెరుగుపరిచి,లింగ వివక్షను తగ్గించడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యమని, ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్ల నియంత్రణ లింగ నిర్ధారణ పరీక్షలు చేసే కేంద్రాలను కఠిన నియంత్రణల కింద ఉంచాలన్నారు. చట్ట ఉల్లంఘనలకు కఠిన శిక్షలు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వ్యక్తులు లేదా సంస్థలపై జరిమానాలు జైలు శిక్షలు విధించాలన్నారు. పిసిపి ఎన్‌డిటి చట్టం ద్వారా మహిళల హక్కులను కాపాడి, సమాజంలో లింగ సమతుల్యతను ప్రోత్సహించడానికి ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పి మొహమ్మద్ మొయిన్, బాపట్ల జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి మనోజ్ కుమార్,పిసిపి యూనిట్ వైద్యాధికారి యాకోబు,రాజా సాల్మన్,డాక్టర్ హసీనా,చింతా శేషుబాబు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఏఈఆర్‌వోగా చరణ్

విశాలాంధ్ర - అద్దంకి : ఉత్తమ అసిస్టెంట్ ఎలక్ట్రో రల్ రిజిస్ట్రేషన్ అధికారిగా అద్దంకి తాహశీల్దార్ చరణ్ ఎంపికయ్యారు. 15వ జాతీయ ఓటర్ల దినో త్సవం పురస్కరించుకొని శనివారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటమురళి తహశీల్దార్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఓటరు జాబితాల రూపకల్పనలో ఉత్తమ సేవలందించి ప్రశంసాపత్రం అందుకునికార్యాలయసిబ్బంది అభినందించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది

విశాలాంధ్ర-అద్దంకి : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనదని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరిం చు కొని శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటరు దినోత్సవం వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. పట్టణంలో అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

మహిళల ఉపాధికి కుట్టు శిక్షణ దోహదం

విశాలాంధ్ర-వేమూరు : మహి ళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించేందుకు స్వయం ఉపాధి పథకాలు ఎంత గానో దోహదపడతాయని మండల పరిషత్ అధ్యక్షుడు యల్లమాటి మోహన్ తెలియజేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వాసవి మహిళా మండలి,ఉష ఇంటర్నేషనల్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో కుట్టు శిక్షణపై రెండు రోజులు అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు కుట్టు శిక్షణకు సంబం ధించిన మెటీరియల్స్,సర్టిఫికెట్స్ అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ కుట్టు శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందాలన్నారు. ఉషా కో-ఆర్డినేటర్ కె.శివయ్య మాట్లాడుతూ గత ఏడాది తమ సంస్థ ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి ఉచితంగా మిషన్‌లు అందించడం జరిగింద న్నారు. సంస్థ ద్వారా శిక్షణ పొందిన వారికి కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు అందిం చడం జరుగుతుందన్నారు. వాసవి మహిళ మండలి సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పీఠిక అందరూ చదవాలి

విశాలాంధ్ర - చీరాల : భారత రాజ్యాంగ పీఠిక అందరూ చదవి సామాజిక చైతన్యం కలిగిుండాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. 76వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం,ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక,అమరజీవి పొట్టి శ్రీరాములు సాంస్కృతిక సమితి,చీరాలసీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మార్పు స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహం వద్ద 75 ఏళ్ల భారత స్వాతంత్ర నాడు-నేడు-రేపుపై చర్చా వేదిక నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పీఠికను అందరు చదవి చర్చించాలని,పీఠికలోని ప్రధాన పది అంశాలైన సర్వసత్తాక, ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర భావాలను,సోషలిజం,శాస్త్రీయ ఆలోచన, సామాజిక న్యాయం, ఆదేశిక సూత్రాలు, ప్రాథ మిక హక్కులు, స్వతంత్ర సంస్థల పరిరక్షణ విధులు బాధ్యతలు గురించి కూడా ప్రజలందరూ తెలుసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల చైతన్య వేదిక చీరాల శాఖ బక్క జయరామిరెడ్డి,ఘంటసాల చైతన్య వేదిక చీరాల ఆకురాతి రేవంత్, రవిశెట్టి వెంకట సాంబశివరావు, మాజీ కౌన్సిలర్ ఎస్‌పి శ్రీనివాస్ బాబు, టి.జనార్దనరావు, ఎస్‌కే సుభాని,రంగా ఉమామహేశ్వర రావు, కే. వెంకటేశ్వరరావు, రాయల్ పాల్గొన్నారు.

దక్షిణ భారతస్థాయి సైన్స్ ఫెయిర్‌లో

బాపట్ల జిల్లా ప్రాజెక్టుకు 4వ స్థానం

విశాలాంధ్ర - బాపట్ల : పుదుచ్చేరిలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చూపి బాపట్ల జిల్లా దక్షిణ భారత సైన్స్ ఫేర్‌కు సైన్స్ ప్రదర్శన 4వ స్థానానికి ఎంపికైనట్లు శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. సమూహ విభాగంలో సిహెచ్ సాయిరామ్, ధీరజ్,కె.వెంకటేష్,జిల్లా పరిషత్ హై స్కూల్ మక్కెనవారిపాలెం వారు రూపొందించిన ప్రాజెక్ట్ మల్టీ పర్పస్ అగ్రి కల్చర్ మెషిన్ ప్రాజెక్ట్‌కి 4వ స్థానం పొందినట్లు డీఈవో తెలిపారు. పుదుచ్చేరి విద్యా శాఖమంత్రి నమఃశివాయ,అసెంబ్లీ స్పీకర్ సెల్వంల సమక్షంలో అవార్డు పొందినట్లు తెలిపారు. పుదుచ్చేరిలో దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకి ఎంపిక కావడం పట్ల డీఈవో హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు రూపొందించిన పాఠశాల విద్యార్థులను గైడ్ టీచర్ కె.మోహనాంజలిను ప్రధానోపాధ్యాయులను డీఈవో పురుషోత్తం జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్,ఉప విద్యాశాఖ అధికారులు జి.వెంకటేశ్వర్లు,ఏ.శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

బీజేపీ అధ్యక్షుల నియామకం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారతీయ జనతాపార్టీ నియోజక వర్గంలోని చీరాల మండల పట్టణ,గ్రామ,వేటపాలెం మండల అధ్యక్షుల నియామక కార్యక్రమము రోటరీ క్లబ్‌లో నిర్వహించారు. భాజపా బాపట్ల జిల్లా రిటర్నింగ్ అధికారులు యడ్లపాటి స్వరూపరాణి,రాంపల్లి జగన్నాథ శాస్త్రి,బండారుపల్లి హేమంత్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించారు. చీరాల పట్టణ అధ్యక్షురాలిగా గుద్దంటి భవాని,రూరల్ అధ్యక్షులుగా బక్క మనోహర్ రెడ్డి,వేటపాలెం మండల అధ్యక్షుడిగా మసనం విద్యాధర్ ఎన్నిక అయ్యారు. కార్యక్ర మంలో ముప్పవల వెంకట రమణారావు, అరవపల్లి కుమార్, మేడికొండ భరణి రావు, స్వర్ణం వెంకటేశ్వర్లు, పింజల భరణిరావు,నాసిక శివాజీ, గుగ్గిలం తులసిరావు, మాచర్ల శ్రీనివాసరావు, పల్లప్రోలు రాంబ్రహ్మం, గొరబత్తిని జయశంకర్, శ్రీమన్నారాయణ, ఖలీక, కోటికలపూడి సుజాత, సత్యవతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని కళ్లిఫలం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్య ంలో శనివారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కూచినపూడి పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.హేమ ప్రియ,పశు వైద్య సిబ్బంది పాల్గొని పశు వులకు,దూడలకు, గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అంద జేశారు. ఆమె మాట్లాడుతూ ఈ చలికాలంలో గేదెలు, పదదూడలు ఎక్కువగా ఎదకు వస్తాయని వాటిని ఈ సమయంలో కట్టిస్తే త్వరగా చూడి నిలబడు తుందన్నారు. పెయ్యిదూడలకు వీర్యం స్థానిక పశు వైద్యశాలల్లో అందుబాటు లో ఉందన్నారు. బహువార్షిక పశుగ్రాసాల సాగును పశు పోషకులు ప్రోత్సహించాలని సూచించారు. గ్రామ సంఘం డైరీ ప్రెసిడెంట్ బొలగాని సాంబశివరావు, పశుపోషకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయ కొండ మండల కేంద్రం నందు జనవరి-25 న జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం మండల తహశీల్దార్ రవి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ర్యాలీ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమ ంలో మండలంలోని అన్నీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జివిఆర్ హైస్కూల్ నుండి ప్రారంభించి కందుకూర్ రోడ్ జంక్షన్ వరకు ర్యాలీ కొనసాగించి అక్కడ విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఆ తర్వాత ఓటు హక్కు ప్రాధాన్యత గురించి మండల తహశీల్దార్ రవి ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఊపిరి అని, ఓటుకు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని వివరించి, విద్యార్థిని విద్యార్థుల అందరి చేత ఓటరు దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి-1 కత్తి శ్రీనివాసులు, మండల విద్యా శాఖాధికారి-2 ఆవుల శ్రీనివాసరావు, టిడిపి మండల ప్రెసిడెంట్ వేల్పుల సింగయ్య, నరాల సుధాకర్ టిడిపి నాయకులు, తహశీల్దార్ కార్యలయ సిబ్బంది అభిమానులు పాల్గొన్నారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఎన్ఫో ర్స్మెంట్, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన దాడిలో అక్రమ బియ్యం స్వాధీనం చేసుకున్న సంఘ టన మండల కేంద్రమైన పుల్లల చెరువులో శనివారం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు మం డల కేంద్రమైన పుల్లల చెరువులో పిడీఎస్ బియ్యంను అక్రమంగా తరలిస్తు న్నారన్న సమాచారంతో ఎన్ఫోర్స్మెంట్ డిటి రామకృష్ణ,ఎస్సై సంపత్ కుమార్ దాడులు చేసి, మండలంలోని ఇసుక త్రిపురవరం గ్రామానికి చెందిన పార్వాపు వెంకట నారాయణ అను వ్యక్తి ఆధీనంలోవున్న ఆటోలో లోడ్ చేసి ఉన్న 14 మూటల లోని 670 కేజీల పిడీఎస్ బియ్యంతో పాటు ఆటోను స్వాధీనం చేసుకొని, ఎన్ఫోర్స్మెంట్ డిటి రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి దొరువు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం : అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర - కనిగిరి: స్థానిక దొరువు పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అధికారులతో కలిసి దొరువు ప్రాంతాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకమ్మ, బ్రహ్మంగారి గుడి, కొండ కింద అమ్మవారి ఆలయం, కొండపైన శివాలయం వంటి పుణ్యక్షేత్రాలు ఉండడంతో కనిగిరి, ఇతర ప్రాంతాల ప్రజలు ఈ దేవాలయా లకు వస్తుండడంతో భక్తులు శివాలయ దర్శనానికి వెళ్లడానికి ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా దొరువు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు. గతంలో రూ.26లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డుకు ఇరువైపులా ఫెన్సింగ్ వైర్ ఏర్పాటు చేసి భక్తులు వెళ్లేందుకు రక్షణగా ఇనుప కంచెను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. శివాల యంకు వెళ్లే మార్గమధ్యలో మరమ్మతులకు గురైన మూడు ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను దీపాలతో ఏర్పాటు చేయడంతో పాటు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దొరువు పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసి శివాలయంకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు చేపట్టి అభివృద్ధి పరుస్తామ న్నారు. గోనుగుంట్ల మల్లికార్జున, అరుణోధార్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఒంగోలు : పేద విద్యార్థులకు కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేశారు. ఒంగోలు నగరంలోని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయ ంలో జరిగిన కార్యక్రమంలో హర్షిని కాలేజీలో చదువుతూ ఆర్థిక ఇబ్బందు లతో ఉన్న ఇద్దరు విద్యార్థులకు రూ.40 వేలు ఫీజును అందించారు. అధ్య క్షుడు మండవ మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి అలా హనుమంత రావు, గౌరవ అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ రఘుపతి రావు, పావు లూరి బాపయ్య చౌదరి, అబ్బూరి నవీన్, నాగుబోయిన భాస్కర్ రావు, వద్దెం పూడి సుజాత, దుగ్గినేని వెంకటరావు, గోగినేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర-మార్రాపురం టౌన్ : జాతీయ ఓటర్ల దినోత్సవం సంద ర్భంగా మార్రాపురం మండలం నికరంపల్లి గ్రామ సచివాలయం పరిధిలో ఎంపీ యూపీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. పిల్లలకు ఓటు యొక్క ఉపయోగం ఓటు బాధ్యత గురుంచి చెప్పడం జరిగింది. తదనంతరం గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేపించడం నికరంపల్లి గ్రామ మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. బీఎల్ఓలు అయినా హేమలత వీఆర్ఓ, బీఎల్ఓ సాయి హిమ బిందు మహిళా పోలీస్, సచివాలయం సిబ్బ ంది గ్రామ వ్యవసాయ సహాయకులు జక్కి గణేష్ సాగర్, ఇంజిరింగ్ అసి స్టెంట్ సరోజినీ, నికరంపల్లి ఏహెచ్ఏ రవీంద్రరెడ్డి, ఏఎన్ఎం ఎంఎల్ హెచ్పి నికరంపల్లి అంగన్వాడీ టీచర్లు, నికరంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-కురిచేడు : జాతీయ వాటర్ దినోత్సవం సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయం నుండి విద్యార్థిని విద్యార్థులతోప్లేకార్డు చేతబట్టి ప్రధాన కూడలి వరకు ర్యాలీ గా నిర్వహించి ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు ను నమోదు చేసుకోవాలని రాజ్యాంగం కల్పించిన ఈ ఓటు హక్కుతో మంచి నాయకుల్ని ఎన్నుకొని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలన్నారు. వెంకటరావు వీఆర్వోలు వెంకట నాగరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన బీజేపీ అధ్యక్షుడి కొమరోలు మండల నాయకులు

విశాలాంధ్ర-కొమరోలు : గిద్ద లూరు పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో శనివారం ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్య క్షుడు సెగ్గెం శ్రీనివా సరావు పరి చయ కార్యక్రమం జరిగింది. గిద్దలూరు నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ప్రకాశం జిల్లా బీజేపీ కార్యదర్శి పాత కోట బ్రహ్మానందరెడ్డితో పాటు కొమరోలు మండల నాయకులు పాల్గొన్నారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల బిజెపి అధ్యక్షుడు వడ్డీ వెంకటరామిరెడ్డి, ఒబిసి మోర్చా 56 బీసీ కార్పొరేషన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పేరెంటి కేతిగుంట్ల సుబ్బరాయుడు, బూత్ అధ్యక్షులు వరప్రసాద్, దుర్గారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇంచార్జ్ తహసీల్దార్ కే కిషోర్ కుమార్, ఎంఈఓ-2 ఎస్ రమణయ్య, ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, ఇన్చార్జ్ తహసిల్దార్ కిషోర్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం,రెవెన్యూ సిబ్బంది, అధ్యాప కులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సంయుక్త ఆధ్వ ర్యంలో ఆధ్వర్య ంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ప్లే కార్డ్సు చేత పట్టుకుని,ఓటు హక్కు గురించి నినాదాలు చేశారు.అనంతరం ప్రజలతో కలిసి మానవహారంగా ఏర్పడి ప్రతి ఓటరు తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర, దారపనేని, బైరెడ్డి, పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం లోని విశ్రాంత పంచాయతీ కార్య దర్శి కీర్తిశేషులు షేక్ సత్తార్ కుమారుడు పెదహాజి మలన్ శ్రీమతి పర్వీన్ దంపతుల కుమార్తె నీహా, తెనాలి వాస్తవ్యులు సయ్యద్ జిలాని సాహెబ్, హలీమా దంపతుల కుమారుడు అబ్దుల్ ఖాదిర్ల వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్లో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, బోయిల్ల నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

విశాలాంధ్ర - చీమ కుర్తి : రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి 24వ తేదీన విద్యార్థుల ప్రతిభా పాటవాలను గుర్తించి వారిలో ఉన్నటువంటి మెలుకు తీయాలని ఉద్దేశంతో వారికి వక్తృత్వం వ్యాసరచన పాటలు పోటీలు వంటి కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ నిర్వహణలో భాగంగా వారికి ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు చెరుకూరి వెంకటేశ్వర్లు ఇండోర్ స్టేడియం నందు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పి హరిబాబు, వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘు కిరణ్, విచ్చేశారు. ఇందులో భాగంగా అధ్యక్షులు కడవ రామకృష్ణ సెక్రటరీ కందుకూరి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్విజ్ పోటీలు నిర్వహించిన అడుసుమల్లి శ్రీనివాసరావు, నాగఫణికుమార్ శర్మ, అంబటి వీరారెడ్డి, పోకూరి రామకృష్ణ, కోదాటి ఆంజనేయులు, యడ్లపల్లి రామబ్రహ్మం,పి. శ్రీనివాసమూర్తి ఆంజనేయులు పాల్గొన్నారు. క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి శ్రీ వివేకానంద నెక్సస్ ఇంగ్లీష్ మీడియం మార్టూరు వారికి, వ్యాసరచనలో బి. దాలిని నైన్ క్లాస్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ చీమకుర్తి, వక్తృత్వం పోటీల్లో ఏ.దివ్యశ్రీ నారాయణ చీమకుర్తి, దేశభక్తి గీతాలు ఏ. తబిత జిహెచ్ఎస్ చీమకుర్తి, చిత్రలేఖనంలో ఏ. ఉమామహేశ్వరి, ఎస్ఎస్కెఎంసి సంతనూతలపాడు వీరికి ప్రథమ బహుమతులు అందించారు. ద్వితీయ, తృతీయతో పాటు కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేశారు.

పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - జరుగుమల్లి : ఈనెల 20 నుండి 30వ తేదీ వరకు జరుగు మల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వ హిస్తున్న నేపథ్యంలో భాగంగా శనివారం జరుగుమల్లి మరియు చింతలపాలెం గ్రామాలలో వైద్యాధికారిణి డాక్టర్. జె శ్రావణి ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం నందు దూడలకు, గేదెలు, గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందు త్రాగించడం జరిగింది. చూడి పశువులకు, ఎదకు రాని, తిరగ కట్టు పశువులను పరీక్షించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరం ద్వారా 115 మంది పశుపోషకులు లబ్ది పొందారు. ఆరోగ్యం బాగాలేని పశు వులకు చికిత్స చేయడం జరిగింది. సోమవారం కామేపల్లి అగ్రహారం నందు ఉదయం పశు ఆరోగ్య శిబిరం, ఫర్టిలిటీ క్యాంప్స్ జరుగును. కావున పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా తెలిపారు. దగ్గుమాటి సుబ్బారెడ్డి, సిబ్బంది సాంబశివరావు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కొండేపి : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొండపిలో రెవిన్యూ అధికారులు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థుల చేత నేషనల్ ఓటర్స్ డే ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి మురళితోపాటు ఏవో ఏ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఓటు ప్రాధాన్యత గురించి వివరించారు. ఓటుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కలెక్టర్‌కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. తమీమ్ అన్సారి యాకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-2024 లభించింది. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులమీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగ్రత్తం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ ఈ అవార్డును అందుకున్నారు. అదే విధంగా ఉత్తమ పనితీరు కనపరిచినందుకు ఒంగోలు ఆర్డీఓ కే.లక్ష్మీ ప్రసన్న, దర్శి తహసీల్దారు ఎం.శ్రావణ్ కుమార్‌లకు కూడా అవార్డులు లభించాయి. అవార్డు గ్రహీతలను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, ఇతరఅధికారులు అభినందించారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందిచేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఎస్పీ మాట్లాడుతూ 1950 జనవరి 25న జాతీయ ఎన్నికల కమిషన్ ఏర్పడిందన్నారు. ఆ రోజునే జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదన్నారు. ప్రజా స్వామ్యం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను గ్రహించి మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు, తోటి స్నేహితులకు ఓటు హక్కు వినియోగించుకోవడంపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయ సారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ,అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్,వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్.సీ.సీ విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర - మార్టూరు : క్రమశిక్షణ పట్టుదల కఠోర శ్రమతో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చు అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కోసంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించారు. జాబ్ ఫెయిర్‌కు 500 మంది యువతీ, యువకులు హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ యువకులకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందన్నారు.రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలో ఉందని,యువతకు ఉద్యోగ ఉపాధి కల్పినే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నారు. పర్చూరు నియోజకవర్గంలో యువతి, యువకులు కష్టపడే చదివేతత్వం ఉన్న ఉపాధిలేని నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు. అభ్యర్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. సమాజంలో ఎక్కువగా ఉండే కోర్సులను నేర్చుకోవటంతో పాటు ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఈ ఎంప్లాయిమెంట్ సెల్ ఒకే రోజు కాకుండా లాంగ్ టర్మ్ సమగ్రంగా ఏర్పాటు చేస్తామన్నారు. యువతీ యువకుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు త్వరలో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

గణతంత్ర వేడుకలకు సర్వసిద్ధం

- పెరేడ్ గ్రౌండ్ సిద్ధం
- జెండా ఎగురవేయనున్న కలెక్టర్ వెంకటమురళీ
- కవాతు రిహార్సల్స్ పరిశీలించిన ఎస్పీ తుషార్

విశాలాంధ్ర - బాపట్ల : గణతంత్ర వేడుకలకు బాపట్ల పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను జిల్లా పోలీసులు సిద్ధం చేశారు. శనివారం పోలీసు కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయ సారది ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ కవాతు రిహార్సల్స్‌కు జిల్లా ఎస్పీ తుషార్‌డూడి పరిశీలించారు. టైగర్, షాడో, బిట్టు, చెర్రీ అను పోలీస్ జాగిలాలతో ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెరేడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టైగర్ జాగిలం అతిథికి గౌరవ వందనం సమర్పించి బోకే ఇచ్చిన విధానం, షాడో జాగిలం వాసన ద్వారా వస్తువును కనిపెట్టిన విధానం, ఫైర్ జంప్ విన్యాసాలు నిర్వహించిన విధానం, బిట్టు జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్స్ గుర్తించిన విధానం ఆకట్టుకున్నాయి. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్.సి.సి విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందన్నారు. పోలీస్ జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందన్నారు. ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణతో వ్యవహరిస్తూ నీట్ టర్న్ అవుట్‌తో హాజరవ్వాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కవాతు అనంతరం నిర్వహించే శకట ప్రదర్శనలో శకటానికి శకటానికి మధ్య సమాన దూరం ఉండేవిధంగా చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్.సీ.సీ విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ ప్లాటినం జూబ్లీ వేడుకలు

- బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూనరాణి

విశాలాంధ్ర - బాపట్ల : భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఒక ఆశాదీపంగా తరతరాల వారికి దారి చూపుతుందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూనరాణి చెప్పారు. భారత రాజ్యాంగ 75 వసంతాల వేడుకలు శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాలలో జరిగాయి. ప్రసూనరాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమస్త సమస్యలకు పరిష్కారం అందిస్తుందని సమున్నత జీవితానికి స్ఫూర్తినిస్తూ స్వేచ్ఛ, సమానత్వాలకు పెద్దపీట వేస్తుందన్నారు.స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత స్వేచ్ఛ, సమానత్వం, సమన్యాయం పరమావధులుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌చే రూపొందించబడ్డ రాజ్యాంగం దేశాభివృద్ధికి తోడ్పడుతుందని, అటువంటి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలైన విద్యార్థులు రాజ్యాంగ నియమాలను అనుసరిస్తూ, సాంకేతికాభివృద్ధికి తోడ్పడితే భారత్ ప్రపంచ దేశాల్లోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. నా దేశానికి నేనేమివ్వగలను అని భావించుకుని, మాతృదేశం అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించుకుని నిబద్ధతతో కృషి చేయవలసిన బాధ్యత విద్యార్థుల మీద ఉందన్నారు. అగ్రానోమి ఆచార్యులు డాక్టర్ ఎం.శ్రీరేఖ మాట్లాడుతూ రాజ్యాంగం సౌభ్రాతృత్వం, సమన్యాయాలను ప్రబోధిస్తుందని విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తి అలవరుచుకోవాలన్నారు. సభలో తెలుగు కీర్తి జాతీయ పురస్కారం అందుకొన్న రచయిత అడుసుమల్లి మల్లికార్జున ను ఫోరం తరుపున సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్లు అక్షయ్, చిత్రకారుడు జీవి, నాయకులు కరణం రవీంద్ర, సహదేవుడు, గురజాల శ్రీనివాసరావు, చినభూషణం పాల్గొన్నారు.

ఎక్సలెన్స్ ఇన్ ఎలక్టోరల్ రోల్ మేనేజ్‌మెంట్ అవార్డు అందుకున్న ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్

- అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : 2024 వ సంవత్సరంలో రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బాపట్ల జిల్లాలో సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేందుకు గత ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో సమర్థ యాప్ రూపొందించిన బాపట్ల జిల్లా ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్ ఎక్సలెన్స్ ఇన్ ఎలక్టోరల్ రోల్ మేనేజ్మెంట్ అవార్డు అందుకున్నారు. శనివారం విజయవాడలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో రాష్ట్ర సి.ఎస్. కె.విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. పురస్కారంలో భాగంగా రూ.15 వేలు నగదు, మెమెంటో, ప్రశంసా పత్రం అంజేశారు. “సమర్థ యాప్” వినియోగించి గత సార్వత్రిక ఎన్నికలలో జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎక్కడ ఏ చిన్న అవాంఛనీయ ఘటన చోటు చేసుకున్న నిమిషాల వ్యవధిలోనే పోలీస్ అధికారులు సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకోవడం వల్ల సమస్య తీవ్రత పెరగకుండా ఆదిలోనే పరిష్కరించడం జరిగింది. బాపట్ల జిల్లాను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా సమర్థ యాప్‌ను ఎన్నికల కమిషన్ అమలులోకి తీసుకురావడం జరిగింది. “ఎక్సలెన్స్ ఇన్ ఎలక్టోరల్ రోల్ మేనేజ్మెంట్” అవార్డు అందుకున్న ఐటి కోర్ ఎస్.ఐ ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

పోలీసులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఒంగోలు : ప్రకాశం జిల్లా పొదిలి మండలం సల్లూరు గ్రామ నివాసి యాదవ సామాజిక వర్గానికి చెందిన యలగల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మృతదేహాన్ని ఆధిపత్య వర్గాలు వారు ఉపయోగించే స్మశాన వాటికలో అంత్యక్రియలు చేయకుండా అడ్డుకొని అదే ఊర్లో ఉన్న వేరే చిన్న స్మశానంలో దహనం చేసుకోవాలని ఉదయం 11 గంటల నుండి అర్ధరాత్రి ఒంటిగంట వరకు దహనం చేయకుండా అడ్డుకున్న ఆధిపత్య వర్గాల వారికి కొమ్ము కాయటమే కాకుండా బాధిత మహిళలను దుర్భాషలాడి నిర్లక్ష్యంగా ప్రవర్తించిన పొదిలి సీఐ కె .వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ వేమన ఇరువులపై చర్యలు తీసుకోవాలని శనివారం ప్రకాశం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో బాధిత మహిళలు బీసీవై పార్టీ కార్యకర్తలతో కలిసి ద్రావిడ దేశం అధ్యక్షుడు వి. కృష్ణారావు ఒక పిటిషన్ అంద చేశారు. అదేవిధంగా పోలీసులతో పాటు నిర్లక్ష్యం వహించిన సంబంధిత రెవెన్యూ అధికారులపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా వేరొక పిటిషన్ కృష్ణారావు అందజేశాడు. కార్యక్రమంలో భారత చైతన్య యువజన పార్టీ కార్యకర్తలు కె .సత్యనారాయణ యాదవ్, నర్రావుల శ్రీనివాస్, ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు, మృతుని తల్లి ఎలగాల అంజమ్మ, భార్య రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.